ప్రజాశక్తి

బుధవారం 3 జులై 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పాత ప్రాజెక్టులకు మళ్లీ కదలిక వచ్చేనా.?

- ఐదేళ్లూ అతీగతీ లేని దొనకొండ పరిశ్రమల కేంద్రం
- కనిగిరిలో నిమ్జ్ ముందుకు సాగేలా చేస్తామని హామీలు
- ఇంకా మైనింగు యూనివర్శిటీ, ఆక్వా యూనిట్, శిల్పారామం, విమానాశ్రయం..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గత ప్రభుత్వం అసెంబ్లీలో అప్పట్లో ప్రకటించిన హామీలన్నీ వైసిపి ప్రభుత్వంలో నేలచూపు చూశాయి. అవేవీ ఒక్కటంటే ఒక్కటీ ముందుకు సాగలేదు. అప్పుడెలా ఉన్నాయో ఇప్పటికీ అలాగే ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ కూటమిగా పేరుమారినా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆనాడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రకటించిన అనేక ప్రాజెక్టులు ముందుకు సాగలేదు. ఇప్పుడు వాటిపై మళ్లీ చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఎన్నికల ప్రచారంలోనూ వాటిపై చంద్రబాబు, పోటీలో ఉన్న అభ్యర్థులు కూడా స్పష్టంగా ప్రజలకు హామీలు ఇచ్చారు. వాటిపై ఇప్పుడు కదలిక వస్తుందనే ఆశగా ఉన్నారు. రాష్ట్ర విభజన అనంతరం జిల్లాల సమగ్రాభివృద్ధి పేరుతో ప్రకటించిన ప్రాజెక్టులుగా అవి ఉన్నాయి. ఉపాధి, ఉత్పత్తి, అనేక ▶ 2లో

బాపట్ల కలెక్టర్‌గా వెంకటమురళి

- గతంలో ప్రకాశం జిల్లా జేసీగా బాధ్యతల నిర్వహణ..
- ఉత్తమ అధికారిగా పేరు..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా జె. వెంకట మురళి నియమితులయ్యారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వెంకట మురళిని బాపట్ల జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు ▶ 2లో

వెంకటమురళి

పాత ప్రాజెక్టులకు మళ్లీ కదలిక వచ్చేనా.?

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాప్రయోజనాలు వాటిల్లో దాగి ఉన్నాయి. ఇప్పుడు వాటిని పూర్తిచేయాల్సిన బాధ్యత, కర్తవ్యం కూటమి ప్రభుత్వంపై ఉన్నాయి. ప్రధానంగా దర్శి నియోజకవర్గంలోని దొనకొండ పరిశ్రమల కేంద్రం. దీనికోసం 2014-19 మధ్య కొంత ప్రయత్నం జరిగింది. వివిధ దేశాల కంపెనీలు వచ్చి ఇక్కడ భూములను చూశాయి. పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉన్నాయని గుర్తించాయి. దొనకొండ వద్ద రెండో ప్రపంచ యుద్ధం నాటి విమానాశ్రయం కూడా ఉన్న సంగతి తెలిసిందే.. అప్పట్లో భూముల గుర్తింపు, భూసేకరణ వంటి అంశాలపైనే చర్చ నడిచింది. తర్వాత గత ప్రభుత్వ హయాంలో 2 వేల ఎకరాలు ఏపిఐఐసికి అప్పగించగా వాటిల్లో రోడ్లు వేశారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అంత సీరియస్‌గా తీసుకోనందున ఇక్కడ పరిశ్రమలు రాలేదు. ఇక్కడ సుమారు 25 వేల ఎకరాలు సేకరించాలని భావించారు. ఎక్కువశాతం ప్రభుత్వ భూములున్నాయి. ఈ ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం కూడా ఉవ్వెత్తున లేచి పడిపోయింది. ఇక్కడ మళ్లీ పరిశ్రమల ఏర్పాటుకు కసరత్తు సాగాల్సి ఉంది. కనిగిరిలోనూ యుపిఏ ప్రభుత్వ హయాంలోనే నిమ్జ్‌ను మంజూరు చేశారు. కేంద్రం దీన్ని ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ వంటి విషయాలు చూడాలి. పారిశ్రామిక ఉత్పత్తుల కేంద్రంగా ఇక్కడ అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. పీసీపల్లి మండలంలో కొంత ప్రభుత్వభూమిలో రోడ్లు వేశారు. పరిశ్రమలు రాలేదు. ఇక్కడా అదే తంతు. ప్రోత్సాహాలు లేవు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రణాళికలు రూపొందించారు. తెలుగుదేశం నుంచి గెలిచిన ఉగ్రనరసింహారెడ్డి తన నియోజకవర్గ మేనిఫెస్టోలోనూ దీన్ని చేర్చారు. ఇప్పుడు దానిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రామాయపట్నం పోర్టు నెల్లూరు జిల్లాకు పోయింది. అయితే కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశంలో కలిపితే మళ్లీ పోర్టు జిల్లాకు వస్తుంది. అక్కడ పోర్టుకు అనుబంధంగా పేపరు పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం మారాక పోర్టు పనులు మొదలైనా పేపరు పరిశ్రమ కంపెనీ ముందుకు రాలేదు. ఇంకా జిల్లాకో విమానాశ్రయం గతంలో ప్రకటించారు. కొత్తపట్నం వద్ద భూములను కూడా పరిశీలించారు. ఇదీ ముందుకు సాగలేదు. తీరప్రాంతంలో చీరాల ఓడరేవు, కొత్తపట్నం వద్ద పోర్టు ఆధారిత పరిశ్రమలకు అవకాశాలున్నాయి. అవీ ముందుకు సాగలేదు. ఇంకా గతంలో చంద్రబాబు ప్రకటించిన మైనింగు యూనివర్శిటీ, ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్, శిల్పారామం, జిల్లా కేంద్రంలో స్టేడియం వంటివి ఇప్పటికీ పెండింగులోనే ఉన్నాయి. పామూరు వద్ద ట్రిపుల్‌ఐటీ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. చంద్రబాబే చేశారు. ప్రభుత్వం మారాక దాన్ని నిలిపేశారు. ఇప్పటికీ ట్రిపుల్‌ఐటీ ఎక్కడన్న దానిపై సందిగ్ధం నెలకొంది. ఐదేళ్లలో దాన్ని నిర్మించలేకపోయారు. ఒంగోలులోని ప్రైవేటు కాలేజీల్లో వాటిని నిర్వహిస్తున్నారు. సౌకర్యాలు లేవు. గదుల్లో ఎలుకలు కొరకడంతో రావ్‌అండ్‌రావ్ కాలేజీలో ఉన్న క్యాంపస్ విద్యార్థులు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఇంకా వెలిగొండ ప్రాజెక్టు కీలకంగా ఉంది. నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి. ఇవన్నీ కూటమి ప్రభుత్వానికి సవాళ్లుగా మారనున్నాయి. వీటితో పాటు నియోజకవర్గాల్లో పార్టీ యువ నేత నారా లోకేష్ యువగళంలో అనేక హామీలు ఇచ్చారు. వాటిపైనా ఇప్పటికిప్పుడు కాకపోయినా రేపోమాపో దృష్టి సారించాలి. పాలకపక్ష ఎమ్మెల్యేలు కూడా వీటిని సవాళ్లుగానే తీసుకొని ముందుకు సాగాలి.

బాపట్ల కలెక్టర్‌గా వెంకటమురళి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చాయి. బాపట్ల కలెక్టర్‌గా సంవత్సర కాలం పాటు పనిచేసిన పి.రంజిత్‌బాషా వారం క్రితం కర్నూలు జిల్లా కు బదిలీపై వెళ్లగా జేసీగా వున్న చామకూరి శ్రీధర్ ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. మంగళవారం నాడు శ్రీధర్‌ను అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ.. ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. బాపట్ల జిల్లా మూడో కలెక్టర్‌గా వెంకట మురళిని నియమించారు. వెంకటమురళి గతంలో ప్రకాశం జిల్లా జేసీగా పనిచేశారు. ఆయన జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన కాలంలో ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ప్రజాసమస్యలపై వెంటనే స్పందించే అధికారిగా ఆయనకు పేరుంది.

రైతుల జీవితాలతో చెలగాటమాడొద్దు

రెవెన్యూ సిబ్బందిపై జాయింట్ కలెక్టర్ ఆగ్రహం

జేసీకి సమస్యలు విన్నవిస్తున్న ఊసా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

రైతుల జీవితాలతో రెవెన్యూ సిబ్బంది చెలగాటమాడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ హెచ్చరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే 167బి జాతీయ రహదారులకు సంబంధించిన అధికారులతో రెవెన్యూ సిబ్బందితో సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఈ రహదారుల మార్గాల్లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందని రైతుల వివరాలు సేకరించారు. తదనంతరం రహదారులు వెళ్తున్న గ్రామాల వీఆర్వోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విఆర్‌ఓల దగ్గర సరైన సమాధానం లేకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ కొత్తపల్లి, రేగులుచిలుక, ఉప్పలపాడు, గుంతచనంపల్లి, సిఎస్‌పురం, పెదగోగులపల్లి, ముసునూరు, డిటిపల్లి గ్రామాలకు సంబంధించిన అనేక మంది రైతులకు ఇంతవరకు నష్టపరిహారం అందించడంలో రికార్డులు సక్రమంగా లేకపోవడంపై రెవెన్యూ సిబ్బందిపై మండిపడ్డారు. ఇలానే విధులు కొనసాగిస్తూ ఉంటే త్వరలోనే ఇంటికి వెళ్లాల్సి వస్తుందని రెవెన్యూ సిబ్బందికి హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజనల్ రెవెన్యూ అధికారి జాన్ ఇర్విన్, తహశీల్దార్ షేక్ నాగుల్‌మీరా, డిప్యూటీ తహశీల్దార్ సలోమి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

మండల కేంద్రమైన సిఎస్పురంలోని పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, సిఎస్ పురంలోని ప్రభుత్వ ఆస్తులను, ప్రభుత్వ స్థలాలను రాజకీయ నాయకులు, అక్రమార్కుల నుంచి కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణను కోరారు. మంగళవారం సిఎస్ పురం వచ్చిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణను ఊసా వెంకటేశ్వర్లు కలిశారు. ఈయన వెంట నాయకులు నరసింహులు ఉన్నారు.

రన్‌వేను పూర్తి చేయండి: మాగుంట

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారిపై నిర్మించిన రన్‌వే పనులను వెంటనే పూర్తి చేయాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. పార్లమెంటులో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రకృతి వైపరీత్యాలు, ఆకస్మిక పరిస్థితులు సంభవించినప్పుడు విమానాలు దిగేందుకు ఎమర్జెన్సీ లాండింగ్ ఫెసిలిటీలు ఏర్పాటుచేసే క్రమంలో ఒంగోలు పార్లమెంటు పరిధిలో శింగరాయకొండ వద్ద కూడా 3.60 కిమీ మేర ఒకటి వారి మార్గదర్శకత్వంలో ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రికి, కేంద్ర రోడ్డు రవాణా - హైవేల శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో రన్‌వే పనులను కూడా మాగుంట పరిశీలించి కేంద్రానికి నివేదిక అందజేశారు.

CHANGE OF SURNAME

I, **TEMIDIDAPATHI BRAMARAMBA** (Old Name) W/o **ANJANEYULU** Resident at D.No.5-107A,Yagnasalapeta, Karamchedu Village & Mandal, Bapatla District, Andhra Pradesh, India., I changed my surname to **TIMIDIDAPATI BRAMARAMBA** (New Name) Henceforth, I will be known as **TIMIDIDAPATI BRAMARAMBA**

CHANGE OF SURNAME

I, **TEMIDIDAPATHI ANJANEYULU** (Old Name) S/o **RAGHAVAIAH,** Resident at D.No.5-107A,Yagnasalapeta, Karamchedu Village & Mandal, Bapatla District, Andhra Pradesh, India., I changed my surname to **TIMIDIDAPATI ANJANEYULU** (New Name) Henceforth, I will be known as **TIMIDIDAPATI ANJANEYULU**

CHANGE OF NAME

I, **SHAIK SHARIF** (New Name), S/o. Shaik Mastan, **SHAIK SHAREEF** (Old Name) Occupation: **Self Employed,** Residence of D.No.8-30-93/3, Vaikuntapuram, Kavali Mandal, Sri Potti Sriramulu Nellore District., Andhra Pradesh - 524201. I have changed my name from **SHAIK SHAREEF** to **SHAIK SHARIF** (New name) Here after my name is known as **SHAIK SHARIF** as per affidavit dated **02/07/2024** before Public Notary, Ongole.

CHANGE OF NAME

I, **LAXMI PRABHAVATHY KAKANI** (Old Name), W/o. **JANGAM SHANMUKESH**, resident of 4-791/B2,3RD BLOCK,BALAJI VENCTURE PODILI ROAD, DARSI,PRAKASAM, 523247, ANDHRA PRADESH, INDIA. I have changed my name as **JANGAM LAKSHMI PRABHAVATHI** (New Name), **W/o. JANGAM SHANMUKESH**, Hereafter my name is known as **JANGAM LAKSHMI PRABHAVATHI** (New Name), W/o. **JANGAM SHANMUKESH**.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి.నెం: 58/2024

దగ్గుపాటి ఏడుకొండలు .... పిటీషనర్

వర్సెస్

దగ్గుపాటి సోని .... రెస్పాండెంట్

రెస్పాండెంట్‌కు నోటీసు

దగ్గుపాటి సోని, భర్త: ఏడుకొండలు,
వయసు: 20 సం॥ హిందూ, కూలి,
నివాసం: యడవల్లి గ్రామం, దోర్నాల మండలం
ప్రకాశం జిల్లా. సెల్: 9550687612.

పై నెంబరున పిటీషనర్ మిమ్ములను కాపురం నకు రావాలని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్లఓ మీకు నోటీసు నిమిత్తం తేదీ : 23-07-2024 న వాయిదా ఉన్నది. కావున వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 23-07-2024

మొఘల్ అన్వర్‌బేగ్
పిటీషనర్ తరపు అడ్వకేట్
మార్కాపురం,
సెల్: 9492124633.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT NIZAMABAD
O.S. No. 199 of 2016

Between:
Kurma Uppalwai Chinna Mallaiah S/o. Late Kurma Uppalwai Mallayya, Aged about (44) years, Occupation: Agriculture, Hindu, Kurma by caste, Resident of H.No.3-138/15/7, Village and Mandal Dharpally, Dist. Nizamabad Telangana State. ..PLAINTIFF

AND

1.Kurma Uppalwai Pedda Mallaiah and others ...Defendants

To
Sri. Pratipati Narasaiah S/o Pedda Narasaiah Age 46 years, Occ: private employee, R/o. 1-44, Apanambapur village mandal, Bodagudur Mandal Prakasham Dist.

Where as above named plaintiff has instituted suit against his brothers for partition and separate possession you are hereby summoned to appear in this court in person or by Pleader duly instructed and able to answer all material question relating to the suit or who shall be accompanied by some other persons able to answer all such questions on the 15th day of July 2024 at 10.30'oclock in the forenoon to answer the claim and you are directed to produce on that day all documents on which you lead to rely in support of your defense.

Take notice that in default of your appearance on the day above mentioned the suit will be determined in your absence.

"By the Order of the Court"

Sd/- **J.Venkateshwar**
B.com.LLM. And
M.Shyam Babu
Advocates
H.No 6-14-32 Namdevwada,
Nizamabad
Cell : 98662 28425

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఓ.పి. నెం: 06/2024

1) నంద్యాల వీరకుమార్
(చనిపోయినందున వారి వారసులు)
2) నంద్యాల విజయలక్ష్మి,
భర్త: లేట్ వీరకుమార్
39 సం॥, హిందూ, గృహిణి,
నివాసం: మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.
3) నంద్యాల వివేక్, తండ్రి: లేట్ వీరకుమార్
20 సం॥, హిందూ, స్టూడెంట్
నివాసం: మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.
4) నంద్యాల వినయ్, తండ్రి: లేట్ వీరకుమార్
18 సం॥, హిందూ, స్టూడెంట్
నివాసం: మార్కాపురం టౌన్ మరియు మండలం,
ప్రకాశం జిల్లా .... పిటీషనర్లు

వర్సెస్

నిల్.......... లేరు ..... రెస్పాండెంట్స్

పై నెంబరు గల పిటీషన్‌ను పై కోర్టునందు పిటీషనర్స్ సక్సేషన్ సర్టిఫికెట్ కోరుతూ పిటీషన్ దాఖలు చేసినందున, కోర్టు వారు పేపరు ద్వారా ప్రకటన ఉత్తర్వు జారీ చేసినారు. కనుక ఇందు గురించి ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నచో పై కోర్టు వారి ఎదుట తేదీ: 10-07-2024న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 10-07-2024

శ్రీ కె.శ్రీనివాస్
శ్రీమతి కె.విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం
సెల్: 6303654394.

ఆర్డర్ 21 రూల్ 95 ఆఫ్ సి.పి.సి. నోటీసు
మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టు: మార్కాపురం

ఇ.ఎ. నెం: 45/2023
ఇన్
ఇ.పి. నెం: 7/2018
ఇన్
ఓ.ఎస్. నెం: 1/2016

బిట్వీన్
గర్రె శ్రీనివాసులు ..... డి.హెచ్.ఆర్/ వాది

వర్సెస్

అంబటి శ్రీనివాసరెడ్డి........... జె.డి.ఆర్/ప్రతివాది
టు,
అంబటి శ్రీనివాసరెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి
వయసు: 57 సం॥, వ్యాపారం,
మెయిన్ రోడ్డు, ముండ్లపాడు గ్రామం మరియు పోస్టు
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై డి.హెచ్.ఆర్ ప్రాపర్టీ డెలివరీ కొరకు పై కోర్టు నందు జె.డి.ఆర్ /ప్రతివాది అయిన అంబటి శ్రీనివాసరెడ్డిపై ఆర్డర్ 21 రూల్ 95 ఆఫ్ సి.పి.సి క్రింద ఇ.ఎ నెం: 45/2023 ఫైల్ చేసినందున యిందు విషయమై జె.డి.ఆర్ నోటీసు కొరకు మరియు జె.డి.ఆర్‌కు ఎటువంటి ఆక్షేపణలున్న తేదీ: 08-08-2024ఉదయం 10 గంటలకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు హాజరై వారి మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై ప్రతివాదికి పరోక్షముగా తీర్మానంచేయుదురని తెలియజేయడమైనది. జె.డి.ఆర్ /ప్రతివాదికి ఎన్నిసార్లు ఆర్డర్ 21 రూల్ 95 ఆఫ్ సి.పి.సి క్రింద జె.డి.ఆర్ యొక్క అభ్యంతరములు తెలుపుకొనుటకు నోటీసులు పంపినను ఏదోక కారణం చేత జె.డి.ఆర్ /ప్రతివాదికి నోటీసు అందనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు...

యరగొర్ల విజయ్ వర్ధన్
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9966776653.

ప్రకటన

Sribalaji Infra Projects
Hyderabad, Cell: **9573600423**

ఆపరేషన్ అండ్ మెయింట్‌నెన్స్ 132 కెవి సబ్ స్టేషన్, ఉలవపాడు నందు పనులను కాంట్రాక్టు పద్ధతిన చేయుటకు గాను తగిన విద్యార్హతలు కలిగి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. పూర్తి చేసిన దరఖాస్తులను నేటి నుండి 10 రోజుల లోపు రామ్ నగర్ విద్యుత్ నిలయంలోని V & A.P.T.S. కార్యాలయం నందు సమర్పించగలరు.

ఈ ప్రకటన ఉలవపాడు మండలం నందు నివాసం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అభ్యర్థులు లేనిచో రెవిన్యూ డివిజన్ అభ్యర్థులను పరిగణలో తీసుకొనబడును.

Name of the Post	No.of Vacancies	Qualification
Highly Skilled (H.S)	04 (BC-D, OC, SC, OC-EWS)	Diploma in Electrical and Electronics Engineering (DEEE)
Skilled	04 (SC, OC-EWS, BC-D, BC-E)	ITI (Electrician)

మీ విద్యార్హత మార్కుల జాబితాలపై మీరు చదివిన సంస్థ ప్రిన్సిపాల్ - హెడ్మాస్టరు గారిచే అటెస్ట్ చేసి క్రింద తెలిపిన వివరాలతో సహా దరఖాస్తు చేయగలరు.

1. దరఖాస్తు చేసుకున్న పోస్టు పేరు. 2. ధరఖాస్తు దారుని పేరు. 3. తండ్రి పేరు. 4. పుట్టినతేది, 5. విద్యార్హత (Skilled - SSC, ITI) (Highly Skilled-SSC, DEEE). 6.కులము (కుల ధృవీకరణ పత్రము జతచేయవలెను. 7. నివాస స్థలము (నివాస ధృవీకరణ పత్రము జతచేయవలెను). 8. సంబంధిత పని అనుభవము (అనుభవ ధృవీకరణ పత్రము). 9. పూర్తి చిరునామా సెల్ నంబరుతో సహా. 10. నివాస స్థితి. 11. జాతీయత మొదలగునవి.

రోడ్డు ప్రమాదంలో ఎబిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జడ్సన్ మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

అగ్రిగోల్డ్ బాధితుల పోరాట సంఘం (ఎబిపిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గద్దె జడ్సన్ రోడ్డుప్రమాదంలో సోమవారం రాత్రి మృతి చెందారు. టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం ఫ్లై ఓవర్‌పై ఈ ఘటన జరిగింది. బైక్‌పై గద్దె జడ్సన్ ఒంగోలుకు వెళుతుండగా.. సూరారెడ్డిపాలెం ఫ్లై ఓవర్‌పై గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గద్దె జడ్సన్ అక్కడికక్కడే మృతిచెందారు. జడ్సన్ స్వగ్రామం మద్దిపాడు మండలం, ఇనమనమెళ్లూరు.. టంగుటూరు ఎస్ఐ పున్నారావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జడ్సన్ మృతికి ఎబిపిఎస్ జిల్లా కార్యదర్శి వి మోజెస్ సంతాపం

ఒంగోలు కలెక్టరేట్: అగ్రి గోల్డ్ బాధితుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్దె జడ్సన్ మృతి పట్ల జిల్లా కార్యదర్శి వి మోజెస్ సంతాపం తెలియజేశారు. అగ్రిగోల్డ్ బాధితుల పోరాట సంఘం (ఎబిపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు గద్దె జడ్సన్‌ను టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం ఫ్లై ఓవర్‌పై సోమవారం రాత్రి 8 గంటల సమయంలో గుర్తు తెలియని వాహన ఢీకొనటంతో ఘటనాస్థలిలో చనిపోయారన్నారు. గద్దె జడ్సన్ స్వగ్రామం మద్దిపాడు మండలం ఇనమమెళ్లూరు గ్రామం. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని యూనియన్ ఏర్పాటు చేయటంలో జడ్సన్ ప్రథముడన్నారు. ఒంగోలులో ప్రాంభమైన అగ్రిగోల్డ్ ఉద్యమం ఢిల్లీ వరకు తీసుకెళ్లటంలో జడ్సన్ కీలక పాత్ర పోషించారన్నారు. అగ్రిగోల్డ్ సమస్యపై మాట్లాడే ఒక గొంతుక మూగబోయిందన్నారు. జడ్సన్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోని అగ్రిగోల్డ్ బాధితులు సమస్య పరిష్కారమయ్యేంత వరకు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని మోజెస్ తెలియజేశారు.

జడ్సన్ భౌతిక కాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు (ఇన్‌సెట్‌లో) గద్దె జడ్సన్

జడ్సన్ భౌతిక కాయానికి సిపిఎం నివాళి

మద్దిపాడు: సిపిఎం మండల కమిటీ సభ్యులు గద్దె జడ్సన్ భౌతిక కాయానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య నివాళులర్పించారు. మండల పరిధిలోని ఇనమన మెళ్లూరు గ్రామానికి చెందిన గద్దె జడ్సన్ సోమవారం రాత్రి టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు ఆయన స్వగ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి సిపిఎం జెండా కప్పి నివాళులర్పించారు. జడ్సన్ కెవిపిఎస్ మద్దిపాడు మండలం మాజీ కార్యదర్శిగా పని చేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యుడుగా కొనసాగుతున్నారు. అదేవిధంగా గతంలో అగ్రిగోల్డ్ బాధితుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. ఇనమనమెళ్లూరులో అన్యాక్రాంతమైన భూములను పేదలకు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే మాబు, కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బంక సుబ్బారావు, బీ రఘురాం, పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, నాయకులు వెంకటేశ్వర్లు, వి మోజెస్, ఏ రాఘవులు, టి రామారావు, జే సంజీవరావు, కే వెంకటేశ్వర్లు ఉన్నారు.

మార్టూరులో చోరీ కలకలం

రూ.70 వేలు అపహరణ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఎవరూ లేని ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన మంగళవారం మండల కేంద్రం మార్టూరులో కలకలం రేపింది. పోలీసులు కథనం ప్రకారం.. స్థానిక నాగరాజుపల్లి రోడ్డు లోని మద్ది లక్ష్మయ్య ఆగ్రో ప్రొడక్ట్స్ కంపెనీ సమీపంలో నివాసం ఉంటున్న దండా నాగేశ్వరరావు ఇటీవల కర్ణాటక రాష్ట్రం షాపూర్‌లో బంధువుల వద్దకు కుటుంబ సభ్యులతో సహా వెళ్లాడు. సోమవారం రాత్రి తిరిగి ప్రయాణమై మార్టూరుకు చేరుకున్నాడు. ఇంట్లోకి వెళ్లగానే ముందు తలుపులు తెరిచి ఉండటం గమనించి ఆందోళన చెంది స్థానికులను పిలిచి పరిశీలించగా ఇంట్లోని బీరువా తలుపులు పగలగొట్టి అందులోని బట్టలు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించారు. బట్టల కింద విత్తనాలు కొనుగోలు కోసం దాచి ఉంచిన రూ.70 వేల నగదు చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే మార్టూరు సీఐ ఎస్‌వి రాజశేఖరరెడ్డికి సమాచారమిచ్చారు. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు సిబ్బందితో చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. దొంగలు ఇంట్లో ఉన్న సిసి టివి కెమెరాలను గుర్తించి అవి రికార్డ్ అయ్యే డివిఆర్‌ను కూడా దొంగిలించడం గమనార్హం. బాపట్ల నుంచి క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించారు. నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే బల్లికురవ వెళ్లే రోడ్డులో దొంగలు తెగబడి చోరీకి పాల్పడటంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ఉపాధి హామీ పథకంలో కూలీలకు చెల్లించవలసిన ఆరువారాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపీడి రాజారావుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీలు రెండు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో కుటుంబాలు పస్తులతో నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసిన చివరి రోజు బిల్లు చెల్లించాలనే నిబంధన అమలు జరగడం లేదన్నారు. నూతన ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఉపాధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో నిలిపివేశారని వెంటనే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి పని చేస్తున్న కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఉపాధి పని చేస్తూ చనిపోయిన వారికి రూ.పది లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఉపాధిలో అవినీతిని నిర్మూలించి సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగొండయ్య, లింగయ్య, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఏపీడికి వినతిపత్రం అందజేస్తున్న బడుగు వెంకటేశ్వర్లు

కుక్కల దాడిలో దుప్పికి గాయాలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండంలోని సిద్దవరం గ్రామంలో మంగళవారం సమీప అడవి నుంచి దారితప్పి వచ్చిన దుప్పిపై కుక్కలు దాడిచేసి గాయపరిచాయి. ఈ సంఘటనను గమనించిన గ్రామస్తులు కుక్కలను తరిమికొట్టి దుప్పిని కాపాడారు. తీవ్రంగా గాయపడిన దుప్పికి ప్రాథమిక చికిత్స చేసిన గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న అధికారులు దుప్పికి చికిత్స చేసి తీసుకువెళ్లారు. కుక్కల బారి నుంచి వన్య ప్రాణిని కాపాడిన గ్రామస్తులను అధికారులు అభినందించారు.

గ్రామస్తుల సంరక్షణలో దుప్పి

నివాస గృహాల కూల్చివేతను ఆపించాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

నివాస గృహాల కూల్చివేతను ఆపించాలంటూ సిఎస్ పురంలోని పాముల వారి కాలనీవాసులు తహశీల్దారు షేక్ నాగుల్ మీరాను వేడుకున్నారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పాములవారి కాలనీవాసులు మంగళవారం తహశీల్దారు నాగుల్ మీరాను కలిశారు. సిఎస్ పురంలోని ప్రభుత్వ భూమిలో తాటాకులు, ప్లాస్టిక్ పట్టలతో గుడిసెలు వేసుకుని ముళ్లచెట్ల మధ్య దాదాపు 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామన్నారు. ఇటీవల కాలంలో కొద్దిమంది దళారులు తమ నివాస గృహాలకు సమీపంలో ఆక్రమణలు చేపట్టారని ఆ ఆక్రమణల తొలగింపులలో భాగంగా తాము నివాసం ఉంటున్న నివాస గృహాలను కూడా కూల్చివేస్తామని అధికారులు చెబుతున్నారన్నారు. తమ నివాస గృహాలను తొలగించకుండా తాము వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇప్పించాలని తహశీల్దారును వేడుకున్నారు. ఈ మేరకు ఆయనకు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, ఎస్ తిరుపతిరెడ్డి, ఎం రత్నారెడ్డి, ఊసా రాజ్యలక్ష్మి, నరసింహులు, తిరుపతమ్మ, నాగేశ్వరరావు, పాముల వారి కాలనీవాసులు పాల్గొన్నారు.

తహశీల్దారుతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు తదితరులు

లోకాయుక్త ఫిర్యాదుపై తహశీల్దారు విచారణ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు: హనుమంతునిపాడు మండలం దాసళ్లపల్లి గ్రామ నివాసి గూడూరి కొండయ్య తన పిత్రార్జిత భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 2023 ఆగస్టు 29న లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. లోకాయుక్త ఆదేశాల మేరకు హనుమంతునిపాడు మండలం తహశీల్దారు కిషోర్‌రెడ్డి మంగళవారం దాసళ్లపల్లెకు వచ్చి ఫిర్యాదుదారుని భూమి సర్వే నెంబర్ 99/2-2 మూడెకరాల 42 సెంట్ల భూమిని పరిశీలించారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం 10 ఎకరాల 25 సెంట్లు ఈ సర్వే నెంబరులో ఉండగా గూడూరు కొండయ్యకు పిత్రాజితంగా మూడెకరాల 42 సెంట్ల భూమి వారసత్వ హక్కుగా వచ్చింది. అయితే మొత్తం భూమిని స్థానిక దళారులు విజయవాడకు చెందిన వ్యక్తులకు అక్రమ విక్రయాలు చేశారు. లోకాయుక్త ఆదేశాల మేరకు ఈరోజు భూమిని పరిశీలించిన తహశీల్దారు శుక్రవారం ఇరు వర్గాలను తమ వద్ద ఉన్న హక్కు పత్రాలతో తహశీల్దారు కార్యాలయానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ పురుషోత్తం, ఫిర్యాదుదారుడు గూడూరు కొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి గురించి, మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో OS NO: 22/2022 వ్యవహారం నిల్వలో ఉన్నందున ఎలాంటి పరాధీనం లు ఎవరు చేసిననూ చెల్లవు. సదరు దావా లోని వాదులగు బొమ్మిశెట్టి వెంకట సుబ్బులు @ వెంకట సుజాత W/o రామమూర్తిని బద్ధపరచవు

షెడ్యూలు

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పొదిలి గ్రామ పరిధిలో ఒంగోలు కర్నూలు రోడ్డుకు ఉత్తర శ్రేణిలో D.NO.15-90,14-90/1,ఏకప్రదేశంగాఉన్న నివేశన స్థలమునకు హద్దులు

తూర్పు : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి జాయింట్ గోడ,

దక్షిణం : సామి వరహాల సుబ్బయ్య గారి ఇంటితో జాయింట్ గోడ .

పడమర : సైడ్ కాలువ, మెయిన్ రోడ్డు,

ఉత్తరం : సామి సీతయ్య గారితో జాయింట్ గోడ

ఈ హద్దులలోని 60 చదరపు గజముల స్థలంలో ఇల్లు, వరండా హాలు, దేవుని గది, కలిపి గల దంతేల ఇల్లు, వంటగది, పెంకుటిల్లు, ఖాళీ స్థలం, విద్యుత్ కలెక్షన్‌లు, నీటివసతి, పూడ్చివేయబడ్డ బావి, వగైరాలతో.

ఇట్లు

నల్లమల్లి లక్ష్మీనారాయణ

వాది తరపు న్యాయవాది, ఒంగోలు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి గాయాలు

సంఘటనా స్థలి

ప్రజాశక్తి-అద్దంకి: ద్విచక్ర వాహనం అతివేగంతో లారీని అధిగమించి ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయే క్రమంలో వెనుక వస్తున్న లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనం పైనున్నవారిలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో బైకుపై ఉన్న బండారు ఏసుబాబు(45) అక్కడికక్కడే మృతి చెందాడు. తాళ్లూరి అశోక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన ఏసుబాబు, అశోక్ ఇద్దరూ ద్విచక్ర వాహనంపై అద్దంకి వస్తున్న సమయంలో కలవకూర్ రోడ్డు ఇటుకల బట్టి సమీపంలో మూల మలుపు వద్ద ముందు వెళ్తున్న లారీని అధిగమించిన క్రమంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోగా వెనుక వస్తున్న వీరు అధిగమించిన లారీనే ఢీకొంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కి సమాచారం అందించడంతో పిఎన్‌టి హరిబాబు, పైలెట్లు కలిసి క్షతగాత్రున్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి ప్రమాద వివరాలను సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ లైన్‌మెన్ సురేష్ నాయక్ మృతి

ప్రజాశక్తి-రాచర్ల

సురేష్ నాయక్ (ఫైల్)

రాచర్ల మండలం, అనుమలవీడు గ్రామ సచివాలయం జూనియర్ లైన్‌మెన్ సురేష్ నాయక్ సోమవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో కర్నూలు వైద్యశాలలో మృతి చెందాడు. రాచర్ల మండలం అనుములవీడు సచివాలయ జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న సురేష్ నాయక్ గత నెల 19వ తేదీ విద్యుత్ షాక్‌కు గురై కర్నూలులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఆ క్రమంలో వైద్యులు సురేష్‌కు కుడికాలు, కుడిచేయి తొలగించారు. అప్పటి నుంచి సురేష్ స్పృహ కోల్పోయి కోమాలో ఉన్నారు. జూన్ 19వ తేదీ నుంచి మృత్యువుతో పోరాడిన సురేష్ నాయక్ జూలై 1వ తేదీ సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు.

మోటారు సైకిల్‌ను ఢీకొన్న బస్సు

రైతు మృతి

వెంకటేశ్వర్లు (ఫైల్)

ప్రజాశక్తి-పొదిలి: మండలంలోని తలమల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గోగినేనిపాలెం గ్రామానికి చెందిన రైతు కల్లూరి వెంకటేశ్వర్లు(55) మృతి చెందారు. వెంకటేశ్వర్లు ఉదయం పొలానికి వెళ్లి తిరిగి గ్రామానికి వస్తూ ఉండగా తలమల గ్రామం సమీపంలోని చప్టా వద్ద విజయవాడ నుంచి కనిగిరి వస్తున్న ఆర్టీసీ బస్సు వెంకటేశ్వర్లు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లును స్థానికులు మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. అక్కడ ఒక ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ వెంకటేశ్వర్లు మృతి చెందాడు. పొదిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు కల్లూరి సోమయ్యకు వెంకటేశ్వర్లు స్వయానా సోదరుడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

జెసిబి, మూడు టిప్పర్లు సీజ్

ప్రజాశక్తి-మద్దిపాడు: అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న మూడు టిప్పర్లను, జెసిబిని మైనింగ్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మండల పరిధిలోని అన్నంగి గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్నారనే సమాచారంతో సోమవారం అర్ధరాత్రి మైనింగ్ అధికారులు దాడి చేసి మూడు టిప్పర్లను, జెసిబిని స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. టిప్పర్లను పోలీస్ స్టేషన్లో, జెసిబిని ఎమ్మార్వోకు సరెండర్ చేసినట్లు మైనింగ్ డిడి ఈరేష్ తెలిపారు.

'వెలిగొండ'ను త్వరగా పూర్తిచేసేందుకు

అన్ని రకాల చర్యలూ తీసుకుంటాం..

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా చెప్పారు. మంగళవారం ఆమె ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్మాణ పనులు, ముంపు గ్రామాలు, వారికి కల్పిస్తున్న పునరావాస కాలనీలను సందర్శించారు. వీటి స్థితిగతులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంపు గ్రామమైన కలనూతల ప్రజలతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానికంగా వారికి అందుతున్న ప్రభుత్వ సేవలు, గ్రామంలో తాగునీటి సరఫరా, మౌలిక వసతులపై వారితో చర్చించారు. ఈ ప్రాజెక్టు వల్ల తాము నిర్వాసితులమవుతున్నామని ప్రజలు చెప్పారు. తమకు సహేతుకమైన పరిహారం అందిస్తే ఈ గ్రామాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. నిర్వాసితులను గుర్తించడానికి కటాఫ్ తేదీని పెంచాలని కోరారు. తద్వారా తమకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయాలను

కలెక్టర్ తమీమ్ అన్సారియా

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని అన్ని సమస్యలనూ పరిష్కరించి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అప్పటివరకు ఇక్కడ ఉంటున్న ప్రజలకు ప్రభుత్వపరంగా అవసరమైన సేవలు అందేలా చూస్తామని నిర్వాసితులకు హామీ ఇచ్చారు. అనంతరం మార్కాపురం మండల పరిధిలోని వేములకోటలో కేటాయించిన పునరావాస - పునర్నిర్మాణ కాలనీని కలెక్టర్ సందర్శించారు.

కలెక్టర్‌ను కలిసిన కందుల

వెలిగొండను పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ ఎ.తమీమ్‌అన్సారియాను మార్కాపురం ఉప కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రాజెక్టు త్వరగా పూర్తయి ప్రజలకు దాని ఫలాలు దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, సరఫరా చేస్తున్న మంచినీటి ట్యాంకుల సంఖ్యను కూడా పెంచాలని కలెక్టర్‌ను కోరినట్లు కందుల చెప్పారు. పర్యటనలో కలెక్టర్ వెంట మార్కాపురం ఉప కలెక్టర్ రాహుల్ మీనా, సూపరింటెండెంట్ ఇంజనీర్లు అబూ తాలిబ్, (ప్రాజెక్ట్), మర్దన్ అలీ (ఆర్.డబ్ల్యు.ఎస్.), భూసేకరణ స్పెషల్ కలెక్టర్లు ఝాన్సీ లక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు డి.నాగజ్యోతి (కంభం), సత్యనారాయణ (మార్కాపురం), డియాల్డియో సాయికుమార్ ఉన్నారు.

కన్నీటితో నివాళి

మురిసిన జవాన్ రామకృష్ణారెడ్డి అంత్యక్రియలు

ప్రజాశక్తి-రాచర్ల

రామకృష్ణారెడ్డి (ఫైల్)

రామకృష్ణారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముత్తుముల..

రాచర్ల మండలం, కాల్వపల్లె గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ ముత్తుముల రామకృష్ణారెడ్డి(47) దేశ సరిహద్దు లడ్డఖ్ ప్రాంతంలో యుద్ధ ట్యాంక్‌లో నదిని దాటు తున్న సమయంలో జరిగిన ఘటనలో మరణించిన సంగతి తెలిసిందే.. ఈయన భౌతికకాయాన్ని ఆర్మీ అధికారులు ఆయన స్వగ్రామం కాల్వపల్లెకు సోమవారం రాత్రి తీసుకొచ్చారు. మంగళవారం నాడు జవాన్ రామకృష్ణారెడ్డి శవపేటికపై జాతీయ జెండా కప్పారు. వందలాదిమంది ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. గాలిలోకి కాల్పులు జరిపి సైనిక లాంఛనాలతో రామకృష్ణారెడ్డికి అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రామకృష్ణారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి.. నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

ఏఎస్ఐ వెంకటేశ్వరరావు సస్పెన్షన్

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు - ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణా రాహిత్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా ముండ్లమూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో శంకరాపురంలో పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేశామన్నారు. 2023 డిసెంబర్ 20 నుంచి ఏఎస్ఐ(1775) ఎ.వెంకటేశ్వరరావు ముండ్లమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్నాడు. శంకరాపురం గ్రామంలో ఉన్న గ్రూపుల మధ్య గొడవలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఉండటంతో పికెట్‌ను కొనసాగించామన్నారు ఈ క్రమంలో గత నెల 24న ఏఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు ఉదయం షిఫ్ట్‌లో ఉండి సాయంత్రం సమయంలో తనకు తెలిసిన వ్యక్తులతో కలిసి గ్రామం బయటకు వెళ్లి యూనిఫాంలో మద్యం సేవించి క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించారన్నారు. దీంతో ఏఎస్ఐను వేకెన్సీ రిజర్వ్(విఆర్)కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. దర్శి ఎస్‌డిపిఒ ఇచ్చిన నివేదిక ఆధారంగా గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి సస్పెండ్ చేశారన్నారు.

బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చీమకుర్తి

నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల నష్టపోయే విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవరాజు కోరారు. మంగళవారం స్థానిక విద్యాసంస్థలకు ఈ మేరకు నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు వాసుబాబు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలనూ అభివృద్ధి చేయాలి

పార్లమెంట్‌లో బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్

ఎంపీ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దేశంలో మారుమూల గ్రామాలకు సైతం అభివృద్ధి పనులు చేరేలా దృఢమైన వ్యూహాత్మక ప్రణాళికను అమలుపరచాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పార్లమెంట్‌లో చేసిన మొదటి ప్రసంగంలో కోరారు. రాష్ట్రపతికి ధన్యవాదం తెలిపే తీర్మానంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు దార్శినికతతో స్కిల్ సెన్సెస్-2024 ను ప్రారంభించి యువత మరియు మహిళలో నవకల్పనలు, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, ఆటోమేషన్, ఫిన్ టెక్, డీప్ డేటా ఎనలిటిక్స్ వంటి అనేక అంశాలలో విప్లవాత్మక మార్పునకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల హామీలపైనే ఆశలన్నీ..

- వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని ఆకాంక్ష..
- 'మార్కాపురం జిల్లా'పైనే ప్రజల ఆశలు
- ప్రధానంగా ఈ రెండు హామీల అమలు కోసం 'కందుల' కృషి

ప్రజాశక్తి-మార్కాపురం

కందుల నారాయణరెడ్డి (ఫైల్)

ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపి అధినేతగా చంద్రబాబు పశ్చిమ ప్రకాశానికి ప్రత్యేక హామీలు ఇచ్చారు. ఆ హామీల అమలుపై ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇచ్చిన హామీల్లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఒకటి కాగా.... మరొకటి మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటు..!

గత ప్రభుత్వంలో పశ్చిమ ప్రకాశానికి తీరని అన్యాయమే జరిగింది. ఈ ప్రాంతం అంతా వైసిపిని గెలిపించినా ఇక్కడి ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంతో వైసిపి ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో వెలిగొండ పూర్తి చేస్తామని వైసిపి అధినేత వైఎస్ జగన్ హామీ ఇవ్వడం జరిగింది. ఐదేళ్ల గడిచినా అంసంపూర్తిగానే జాతికి అంకితం చేశారు. వెలిగొండ కోసం త్యాగం చేసిన నిర్వాసితులను పట్టించుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా పరిపాలనా సౌలభ్యం అంటూ జిల్లా సంఖ్య 13 నుంచి 26కు పెంచారు. వాస్తవంగా మొదటగా జిల్లా చేయాల్సింది మార్కాపురం. పశ్చిమ ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు 200 కిలోమీటర్ల దూరం వరకు గ్రామాలున్నాయి. దూరం కావడంతో పరిపాలన సౌలభ్యానికి నోచుకోలేదు. జిల్లా కేంద్రంతో పనుల నిమిత్తం అష్టకష్టాలు పడాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో మార్కాపురం జిల్లాగా నోచుకోకపోవడం దారుణం. ఆ పార్టీ అధికారంలో ఉండగా పశ్చిమ ప్రకాశంలోని మంత్రి, ఎమ్మెల్యేలు మార్కాపురం జిల్లా అంశాన్ని ప్రస్తావించకపోవడం ప్రజల్లో వ్యతిరేకత పెంచింది. వెలిగొండ నిర్మాణంలో జాప్యం కూడా వైసిపిని ఓడించేందుకు పనిచేసింది. కొంత ఊరటగా ఇక్కడ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఒకటి నిర్మాణంలో ఉంది.

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం, మార్కాపురం జిల్లా కోసం ప్రతిపక్షంలో ఉన్నపుడు కందుల నారాయణరెడ్డి ఉద్యమించారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజ్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. జిల్లాల పునర్విభజన సమయంలో మార్కాపురం ప్రత్యేక జిల్లా కావాలని పెద్ద ఎత్తున ఉద్యమించారు. అఖిలపక్ష పార్టీలను కలుపుకున్నారు. పశ్చిమ ప్రకాశంలో భారీ ఉద్యమాన్నే చేపట్టారు. అప్పట్లో జిల్లా అంశాన్ని ప్రజల్లోకి కందుల నారాయణరెడ్డి బలంగా తీసుకెళ్లారు. టిడిపి అధినేత చంద్రబాబుపై ప్రత్యేక జిల్లాగా మార్కాపురం అవసరమైన ఒత్తిడి పెంచారు. చంద్రబాబు కూడా ఎన్నికల ముందు ఖచ్చితంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తానని, ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని పదేపదే కోరారు. వెలిగొండ కూడా పూర్తి చేస్తామని, నిర్వాసితులను ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఐదేళ్ల అధికారంలో ఉన్న జగన్ ఎలాగూ చేయలేకపోయారని, చంద్రబాబు ఈ సారి చేస్తారనే నమ్మకం పెట్టుకున్నారు ఇక్కడి ప్రజలంతా. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పశ్చిమ ప్రకాశంలో వైసిపి కంచుకోటలు బద్దలయ్యాయి. ఆరింటిలో నాలుగు స్థానాలను టిడిపి గెలుచుకుంది. అందులో మార్కాపురం నియోజకవర్గం కూడా ఉంది. కందుల నారాయణరెడ్డి 13979 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. రాష్ట్రంలో కూడా టిడిపి అధికారంలోకి రావడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీల అమలుపై స్థానికంగా ప్రజా ప్రతినిధులపై బాధ్యత ఉంటుంది. మార్కాపురం ప్రత్యేక జిల్లాతో పాటు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కీలకంగా వ్యవహరిస్తారని ఇక్కడి ప్రజలు నమ్మకంతో ఉన్నారు. తాజాగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కూడా వెలిగొండ ప్రాజెక్టుతో పాటు పునరావాస కాలనీలు సందర్శించడం, ప్రాజెక్టు స్థితిగతులను తెలుసుకోవడంతో ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.!

కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించండి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అర్జీ ఇస్తున్న సిఐటియు నాయకులు

ఏపిఎస్ ఆర్టీసీ ఒంగోలు డిపోలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆర్టీసీ ఆర్‌ఎం బి.సుధాకర్, డిపో మేనేజర్‌ను సిఐటియు జిల్లా కమిటీ నాయకులు కలిసి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడ రేషన్ రాష్ట్ర కార్యదర్శి యం.అయ్యపరెడ్డి, రీజియన్ అధ్యక్షులు బి. వెంకటేశ్వరరావు, ఝాన్సీ, మాధవి, సజన పాల్గొన్నారు.

డ్రైనేజీ, రోడ్లు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

స్థానిక 35వ వార్డు పరిధిలో సుందర్‌నగర్ ఏరియాలో గల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వెనుక రోడ్డు తూర్పు వైపున డ్రైనేజీ నిర్మించాలని డివిజన్‌కు చెందిన నాయకులు ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్‌కు అర్జీ ఇచ్చారు. రోడ్డులో ఏర్పడిన గుంటలను సరి చేసి రోడ్డు బాగు చేయాలని, హరిత వనం రోడ్డులో పడమర వైపు డ్రైనేజీ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో దామా శ్రీనివాసులు, గోగినేని రామారావు, మిరియాల కిషోర్‌బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'హంస' కార్మికుల పిఎఫ్ బకాయిలు చెల్లించాలి: సిఐటియు

ప్రజాశక్తి-చీమకుర్తి

గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

హంస గ్రానైట్ కార్మికుల నాలుగేళ్ల పిఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ఎల్‌పురం పంచాయతీ పరిధిలోని హంస మినరల్స్ గ్రానైట్ కార్మికుల గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాలం సుబ్బారావు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా హంస యాజమాన్యం కార్మికుల పిఎఫ్ బకాయిలు చెల్లించకుండా వాడుకుంటున్నారన్నారు. దీని వల్ల కార్మికులు కొన్ని బెనిఫిట్స్ కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, నాయకులు అప్పలనాయుడు, కనకరాజు, జానీ, మల్లయ్య, వెంకటేష్, శర్వాన్, ప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.



సిఐ శ్రీరామ్‌ను సత్కరిస్తున్న కోటపాటి జనార్ధన్

సిఐకి 'కోటపాటి' సన్మానం

ప్రజాశక్తి-పామూరు: పామూరు సిఐ శ్రీరామ్ నాయక్‌ను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ మంగళవారం సిఐ కార్యాలయంలో శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో పామూరు మండలంలో సిఐ శ్రీరామ్ నాయక్ నిష్పక్షపాతంగా డ్యూటీ చేసి మండల ప్రజల్లో మంచిపేరు సంపాదించారన్నారు. జిల్లా ఎస్పీ చేతుల మీదగా అవార్డు అందుకోవటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాటి జనార్ధన్‌తో పాటు పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నీలి మేఘమా.. జాలి చూపుమా..

వర్షం కోసం రైతన్నల ఎదురు చూపులు ● సేద్యానికి సిద్ధంగా పంట పొలాలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

ఖరీఫ్ ప్రారంభమైంది. గత జూన్ మాసంలో మృగశిర కార్తె ప్రారంభంలో అరకొర వర్షాలు కురిశాయి. దీంతో మండలంలో రైతులు పొలాలు దుక్కులు దున్ని పంట సాగుకు సిద్ధం చేశారు. మండలంలో ఖరీఫ్‌లో దాదాపు 13,500 ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి. కానీ ప్రస్తుతం అక్కడక్కడా ఎనిమిది వందల ఎకరాల్లో మాత్రమే అరకొరగా సజ్జ, కొర్ర, నువ్వు, కంది, పత్తి, చిక్కుళ్లు, గోరుచిక్కుళ్ళ సాగులో ఉన్నాయి. ఇక మిగతా పొలం అంతా సేద్యానికి సిద్ధం చేసిన రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. దుక్కులు దున్నిన భూములన్నీ వర్షం కోసం నోరు తెరచి చూస్తున్నాయి. వాతావరణ శాఖ వారు మాత్రం ఇదిగో వర్షం అదిగో వర్షం అంటూ ప్రకటనలైతే చేస్తున్నారు. కానీ వర్షం కురవటం లేదు. ప్రతిరోజూ ఆకాశం మేఘావృతం అవుతున్నప్పటికీ చిరుజల్లులు చిలకరింపుతోనే మేఘాలు మాయమవుతున్నాయి. మబ్బులు కమ్ముకువచ్చి మురిపించి, ఊరించి ఉసూరుమనిపిస్తున్నాయి. విత్తనాలు ఇంట్లో పెట్టుకుని వాన కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్న రైతన్నపై ప్రకృతి ఎప్పుడు కరుణిస్తుందో అని రైతులు నిరీక్షిస్తున్నారు. వాన వస్తే పొలం పని దొరుకుతుందని రైతు కూలీలు, ప్రజలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు.

దుక్కులు దున్ని సేద్యానికి సిద్ధంగా ఉన్న పొలం

ఆసుపత్రికెళ్లి పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని పెద్ద అలవలపాడుకు చెందిన పువ్వాడి లక్ష్మమ్మ పక్షవాతంతో ఒంగోలులోని ఉపాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పెన్షన్ ఇచ్చే సమయానికి అందుబాటులో లేకపోవడంతో పెన్షన్ పంపిణీ చేసే జూనియర్ లైన్‌మెన్ ఒంగోలుకు వెళ్లి ఉపాస్ ఆసుపత్రిలో ఉన్న లక్ష్మమ్మకు రూ.7 వేల పెన్షన్ నగదును అందజేసినట్లు పెద్ద అలవలపాడు టిడిపి నాయకులు పువ్వాడ నాగరాజు తెలిపారు. ఈ విధంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి పెన్షన్‌ను అక్కడికే తీసుకుపోయి పంపిణీ చేయించటం పట్ల అభినందనలు తెలిపారు.

వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాలు విద్యాభివృద్ధికి మూలాలు

ప్రజాశక్తి-కనిగిరి

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆటపాటలతో కూడిన పౌష్టిక ఆహారం అందించనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాతూరులో ఉన్న మూడు అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించి అక్కడి పరిసరాల పరిశుభ్రత, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల పరిజ్ఞానాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో విద్యాభివృద్ధి అద్భుతంగా ఉంటుందో ఆ రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగులో ఉంటుందని చెప్పడానికి ఎలాంటి సందేహమూ లేదన్నారు. ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పిల్లల శారీరక దారుఢ్యాన్ని పెంచేందుకు మంచి పోషకాహారాన్ని అందిస్తూ అలాగే చదువుకోవడం కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాయని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్టంగా తయారు చేసుకుంటే అవే విద్యాభివృద్ధికి మూలాలు అవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి మురళి, ఉపాధ్యాయురాల్లు రజిని, మల్లేశ్వరి, వెంకటరత్నం, ఆయాలు వనజ, సిలార్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

ప్రతి ఒక్కరికీ రక్షిత నీరు: గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

ప్రతి ఇంటికి కుళాయి వేసి ప్రతి ఒక్కరికీ రక్షిత నీరు ఇవ్వటమే తమ ప్రభుత్వ లక్ష్యమని దర్శి నియోజకవర్గ తెలుగు దేశం కూటమి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక కురిచేడు రోడ్‌లోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ జలసిరి పథకాన్ని గతంలో మూతపడగా దానిని తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వాన అందరికీ ఆమోదయోగ్యమైన ప్రభుత్వం ఏర్పడిందని, అన్ని విధాలా నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పథకాన్ని ప్రారంభించి మంచినీటిని బిందెలకు పట్టి మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ తలారి కోటయ్య, కమిషనర్ వై మహేశ్వరరావు, దారం సుబ్బారావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జలసిరి పథకాన్ని తిరిగి ప్రారంభి మహిళలకు నీరందిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

కొత్తపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

'నేనూ బడికి పోతా' ర్యాలీ

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలోని గమల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'నేను బడికి పోతా' ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 టి పద్మావతి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు పాఠశాలలో చదువుకునే విధంగా, డ్రాప్ అవుట్ అయిన పిల్లలు మరలా బడికి వచ్చే విధంగా చూడాలని కోరారు. పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఎలాంటి కొరత లేకుండా ప్రభుత్వం యూనిఫామ్, పుస్తకాలు, ఉచిత భోజనం తదితర వసతులన్నీ కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు మేలైన గడ్డి విత్తనాలు ఎంచుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

రైతులు మేలైన గడ్డి విత్తనాలు ఎంచుకొని అధిక దిగుబడులు సాధించాలని తాళ్లూరు పశువైద్యాధికారి డాక్టర్ ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం తాళ్లూరు మండలం దారంవారి పాలెంలో దళిత బహుజన సెంటర్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన రైతులకు గడ్డి విత్తనాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యపు జాతి, గడ్డి జాతి, పప్పు జాతి గడ్డిలను ఎంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ రైతులకు దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ఇచ్చే గడ్డి విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బ్రహ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

నగర పంచాయతీ కమిషనర్ చొరవతో

వర్షపు నీరు మళ్లింపు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో వర్షం పడిన ప్రతిసారీ విశ్వనాథపురంలో ప్రధాన రహదారిపై ఇండేన్ గ్యాస్ కార్యాలయం వద్ద మోకాలి లోతులో వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తరచూ వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించారు. స్థానికులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా అక్కడికి చేరుకుని నీటి వాటం ఉన్న పడమరవైపునకు మళ్లించేందుకు జేసిబితో కాలువ తీయించారు. జెసిబితో పైప్‌లైన్‌ను పడమరవైపు ఆనికాళ్ల వీరారెడ్డి బజారులో ఉన్న మురుగుకాలువలో కలిపేలా చర్యలు తీసుకున్నారు. దీంతో గత కొద్ది సంవత్సరాలుగా వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోతున్న సమస్యకు తాత్కాలికంగా కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ముగింపు పలికారు. సమస్య పరిష్కారానికి చొరవచూపిన కమిషనర్‌ను నగర పంచాయతీ ప్రజలు, వాహన చోదకులు అభినందిస్తున్నారు.

వర్షపు నీటిని పక్కకు మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్న కమిషనర్

విద్యార్థులకు కిట్ అందజేస్తున్న మాజీ ఎంపిపి దేపూరి రత్తమ్మ

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి-కొండపి: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వాటిని బలోపేతం చేసేందుకు తోడ్పాటు నందించాలని మాజీ ఎంపిపి దేపూరి రత్తమ్మ, గ్రామ నాయకుడు బూదవాటి సోమయ్య కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా కానుక ద్వారా స్కూల్ బ్యాగులు, యూనిఫామ్, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అన్ని సదుపాయాలూ కల్పిస్తుందని అన్నారు. మధ్యాహ్న బోజనం వసతి కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించారని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాదించాలంటే ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.

డాక్టర్లను సన్మానిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్

'అరుణోదయ' వైద్యులకు సత్కారం

ప్రజాశక్తి-గిద్దలూరు

స్థానిక అరుణోదయ పాఠశాలలో చదివి నేడు ఎంతో ఎత్తుకు ఎదిగి వైద్యులుగా ప్రజలకు సేవలందిస్తున్న అరుణోదయ పూర్వ విద్యార్థులు డాక్టర్ ఎం విజయభాస్కర్, డాక్టర్ జి రమేష్‌బాబు, డాక్టర్ కిరణ్ కుమార్‌లను డాక్టర్స్‌డే సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జడ్ చంద్రశేఖర్ శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి నేడు ప్రజలందరూ గర్వించదగ్గ స్థాయికి ఎదగడానికి ఎంతో కృషి, పట్టుదల కావాలని అన్నారు. నాడు పట్టుదల, కృషితో చదివి నేడు వైద్యులు కావడం అరుణోదయ పాఠశాలకే గర్వకారణమని అన్నారు. పూర్వ విద్యార్థులైన డాక్టర్లు మాట్లాడుతూ కష్టపడి చదివితే తామే కాదు ఎవరైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నేటి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎండిఎం నుంచి అకారణంగా తొలగించారు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు హైస్కూల్‌లో మధ్యాహ్నం భోజన పథకం కుకింగ్ ఏజెన్సీ నుంచి తమను అకారణంగా తొలగించారని, విచారించి తిరిగి విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని మండల తహశీల్దారు కిషోర్‌రెడ్డికి నిర్వాహకులు రత్తమ్మ, చెన్నమ్మ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో నెలకు వెయ్యి రూపాయల వేతనంతో సేవలు చేశామని, 2024 మార్చి వరకు బిల్లులు ఇచ్చారని, ఏప్రిల్ నుంచి నిర్వహణ బిల్లులతో పాటు వేతనాలు రావాల్సి ఉందని అన్నారు. సుమారు 300 మంది విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం కుకింగ్ ఏజెన్సీని నిర్వహించామని అన్నారు. కానీ అకారణంగా తొలగించారని, విచారించి తిరిగి కుకింగ్ ఏజెన్సీగా నియమించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజనం నిర్వాహకులు

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.360

ప్రజాశక్తి-కొండపి: కొండపి పొగాకు వేలం కేంద్రానికి ముప్పవరం, చోడవరం గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 1181 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 1107 బేళ్ల కొనుగోలు చేయగా మిగిలిన 74 బేళ్ల వివిధ కారణాల చేత తిరస్కరించారు. గరిష్ఠ ధర కిలో రూ.360, కనిష్ఠ ధర కిలో రూ.204, సరాసరి ధర కిలో రూ.307.35 పలికిందని వేలం నిర్వహణాధికారి జి సునీల్‌కుమార్ తెలిపారు.

కౌలు రైతులకు సిసిఆర్ కార్డులు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి టి కృష్ణమోహన్

ప్రజాశక్తి - రేపల్లె

కౌలు రైతులకు భూ యజమాని సంతకం నిబంధన తొలగించి, గ్రామ సభల ద్వారా సిసిఆర్ కార్డులు ఇవ్వాలని కౌలురైతు, వ్యవసాయకార్మిక సంఘాలు మోటార్ సైకిల్ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు సమస్యలు పరిష్కారం కోసం ఎపి కౌలురైతుల సంఘం, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కౌలు రైతు యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేపల్లె మండలం ఉల్లుపాలెం, నల్లూరిపాలెం, సింగుపాలెం, విశ్వేశ్వరం, చాత్రగడ్డ, పెనుమూడి, పేటేరు, బేతపూడి గ్రామాల్లో యాత్రా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ మాట్లాడుతు సిసిఆర్సి చట్టాన్ని రద్దుచేసి, 2011 ఎల్ఇసి చట్టాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు. అనేక పోరాటాలు చేసి 2011లో ఎల్ఈసి చట్టా న్ని సాధించుకుందని అన్నారు. 2019లో వచ్చిన వైసిపి ప్రభుత్వం పాత కౌలు చట్టాలను రద్దుచేసి, కార్డుకు యజమాని సంతకం తప్పనిసరి చేసి, కొత్త చట్టాన్ని తీసుకు వచ్చిందని అన్నారు. దీనితో భూ యజమానులు సంతకం పెట్టటానికి ముందుకు రావడం లేదని అన్నారు. అందువలన కార్డుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని అన్నారు. ప్రభుత్వం తమ టార్గెట్ పూర్తి చేసినట్లు ప్రతి ఏటా చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బి అగస్టీన్, సిహెచ్ మణిలాల్, పి మనోజ్, కె గోపి, వి మావో, కె రమేష్, డి బాబురావు, జి రాహేలు, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

బైక్ ర్యాలి నిర్వహిస్తున్న కౌలురైతు, వ్య.కా.స నాయకులు

నగరం : కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో సంబందం లేకుండా సిసిఆర్ కార్డులు ఇవ్వాలని కోరుతూ కౌలు రైతు, వ్యవసాయకార్మిక సంఘాల నాయకులు మంగళవారం సంతకాలు సేకరించారు. మండలంలోని సజ్జవారిపాలెం, బోరమాదిగపల్లె, చిలకలవారిపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులతో సంతకాలు సేకరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆగస్టిన్ మాట్లాడుతు సిసిఆర్ కార్డు భూ యజమాని సంతకం నిబంధన తొలగించాలని కోరారు. గ్రామ సభల ద్వారా సిసిఆర్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్, సిహెచ్ మణిలాల్, కె రమేష్, కెవి లక్ష్మణరావు, జి మరియదాసు, బంగరాయ్య పాల్గొన్నారు.

నగరంలో కౌలు రైతు సంతకాలు సేకరిస్తున్న నాయకులు

వాటర్ ఛాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థినికి సత్కారం

జాతీయ వాటర్ ఛాంపియన్ గాయత్రి

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల విద్యార్థిని నాగిడి గాయత్రి (2బిసిఎ) ఇటీవల కర్ణాటకలోని దండేలేలో జరిగిన నేషనల్ వాటర్ ఛాంపియన్షిప్‌లో ద్వితీయ స్థానం, నేషనల్ టీం ఛాంపియన్షిప్‌లో ద్వితీయ స్థానం పొందినారు. కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. అంతర్జాతీయ స్థాయిలో నాగిడి గాయత్రి కాలేజీ పేరు ప్రఖ్యాతలను తీసుకువెళ్లిందని అభినందించారు. కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ గాయత్రికి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం అభినంద నీయమని అన్నారు. ఆమెకు ఏవిధమైన సహాయ సహకారాలైనా అందిస్తామని తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ కోచ్ టి సాంబశివరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పీజీ డైరెక్టర్ డాక్టర్ కేసిన సురేంద్రబాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి వెంకటనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ సాంబమూర్తి, సూపర్నెంట్ పి అమరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

ప్రజాశక్తి - రేపల్లె

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని డాక్టర్ ఎవి సుబ్బారావు పేర్కొన్నారు. వైష్ణవి నర్సింగ్ హోమ్ డాక్టర్ ఎవి సుబ్బారావు, పేటేరులోని పరుచూరి బలరామయ్య మెమోరియల్ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 2023 - 2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన మోర్ల పూజకు రూ.10వేలు, 550పైన మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు, 500-550 మద్య మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.2వేల చొప్పున బహుకరించారు. ఈ సంవత్సరం 2024- 2025 10వ తరగతి చదువుతున్న 140మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పది నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సంద్భంగా డాక్టర్ ఎవి సుబ్బారావు మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకొని సమాజాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. పాఠశాల హెచ్‌ఎం చెరుకూరి బాబూజీ అధ్యక్షత వహించిచారు. కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక నాయకులు యడ్లపల్లి కిషోర్ పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఆర్‌డిఓ జి రవీంద్ర

కౌలు రైతులకు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పోలూరు గ్రామంలో కౌలు రైతు గుర్తింపు కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. ఆర్డిఓ గంధం రవీంద్ర మాట్లాడుతూ అర్హులైన ప్రతి కౌలు రైతుకు కౌలు రైతు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, డిటి విష్ణు, రైతులు పాల్గొన్నారు.

నీట్ పేపర్‌లీక్‌ను నిరసిస్తూ 4న బంద్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నీట్ పరీక్ష దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈ ఏడాది అవతవకలు జరిగాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ ఆరోపించారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, పరీక్షలను రద్దుచేసి మరో సారు నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 4న ఎల్‌కెజీ నుండి పీజీ వరకు విద్యా సంస్థల బందుకు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్‌టిఎను రద్దుచేసి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మొర పెట్టుకున్నప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం దారుణం అన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎన్‌టిఎను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని అన్నారు. దానిని విస్మరించి బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని, నీట్ పరీక్షను మళ్లీ నిర్వహిస్తామనే ప్రకటన కూడా ఇవ్వకపోవడం బాధ్యతా రాహిత్యం కనిపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాను రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఈ నెల 4న విద్యా సంస్థల బంధు నిర్వహించడానికి విద్యార్థి సంఘాలు పిలుపు ఇచ్చాయని అన్నారు. ఈ మేరకు స్థానిక గాయత్రి అకాడమీలో బందు కరపత్రాలు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మొహిద్దిన్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అతిసార నివారణకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లు ప్రతి ఇంటిని సందర్శించి బాలింతలు, గర్భవతులు అతిసార వ్యాధి బారిన పడకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఎస్ విజయమ్మ కోరారు. ఆశా దినోత్సవం సందర్భంగా మండలంలోని నరసాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. వైద్య ఆరోగ్య సిబ్బందితో ఆమె మాట్లాడారు. అతిసార వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తక్షణమే పాటించాలని అన్నారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేసే విధానాన్ని ప్రతి గృహిణికి నేర్పించాలని అన్నారు. గర్భవతుల ఆరోగ్య రక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు సూచించాలని అన్నారు. సమావేశంలో ఎల్ పవన్, చైతన్య, ఐ వెంకటేష్, పీహెచ్ సి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న విజయమ్మ

విలేఖరికి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

గ్రామానికి చెందిన పత్రిక విలేకరి యెనుమల వెంకటేశ్వరరావు గౌడ్ నూతన గృహాన్ని తెలుగుదేశం నాయకులు ఇళ్లు కూల్చివేసిన ఘటనలో విలేఖరికి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇంటిని తెలుగుదేశం నాయకులు దగ్గరుండి కూల్చి వేయించడం దారుణమని అన్నారు. ప్రజా స్వామ్యంలో బ్రతుకుతూ ఇటువంటి నీచ రాజకీయాలు చేయడం దారుణమని అన్నారు. కార్యకర్తకు తాను అండగా ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో జరిగే దాడుల గురించి ఎప్పటికప్పుడు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. త్వరలోనే బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు జగన్మోహన్‌రెడ్డి వస్తారని, అధైర్య పడవద్దని తెలిపారు.

విలేకరికి ఆర్థిక సహాయం చేస్తున్న వైసిపి ఇన్చార్జి గణేష్

డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి 2024 - 25 విద్యా సంవత్సరానికి బిఎ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 2నుండి 10వరకు కౌన్సిలింగ్ జరుగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి చంద్రకుమార్ తెలిపారు. ఆయా గ్రూపులకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ అవసరమైన అన్ని ధ్రువపత్రాలు తీసుకుని కళాశాలకు హాజరు కావాలని కోరారు. సర్టిఫికెట్లను పరిశీలించిన అనంతరం ఆన్లైన్లో నమోదు చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంతకు ముందు దరఖాస్తు చేయనివారు ఈ ఏడాది కళాశాల్లో చేరదల్చుకున్నవాళ్లు తమ ధ్రువ పత్రాలు తీసుకుని కళాశాల పని దినాల్లో ఉదయం 10నుండి సాయంత్రం 5గంటల్లోపు ఆఫీసు నందు సంప్రదించాలని కోరారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

విలియం బూత్ రక్షణ సైన్యం 159వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని వెదుళ్ళపల్లి, యానాది కాలనీ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలో సాల్వేషన్ ఆర్మీ సెంట్రల్ కోర్ కార్యాలయంలో లెఫ్ట్ కల్నల్ గేరా థామస్, లెఫ్ట్ కల్నల్ గేరా సీయోను కుమారి ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాల్వేషన్ ఆర్మీ ప్రపంచ వ్యాప్తంగా 134 దేశాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో సంఘ కాపరి కెప్టెన్ వి శేఖర్, కెప్టెన్ వి రజని, దాసరి ఐజక్, తలకాల రాజకుమార్, మేకతోటి శరత్ ప్రవీణ్, బుర్ర చంటి, కాగిత సుందరదాస్, మేకతోటి మనోహరరావు, దాసరి శ్యాంలివింగ్ స్టన్, గేరా బెనర్జీ, కాగిత వరప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన టాటా ఏస్

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల - సూర్యలంక రహదారిలో మత్స్యపురి కాలనీ సమీపంలో టాటా ఎసి వాహనం (హెచ్‌టి) లైన్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా కొట్టింది. వాహన డ్రైవరు మద్యం సేవించి అతివేగంగా వాహనాన్ని నడపడం వల్లే వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంబాన్ని కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. సూర్యలంక బీచ్‌కు పర్యాటకులను అనుమతించకపోవడంతో ఈ మార్గంలో ట్రాఫిక్ కూడా తక్కువగానే ఉంది. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఢీకొట్టిన టాటా ఎసి వాహనం సుమారు పది మీటర్లమేర స్తంభాన్ని ఈడ్చుకెళ్ళడంతో నాలుగు ఫల్టీలు కొట్టిందని చెబుతున్నారు.

నేడు హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో నేడు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు జరుగుతుందని సహాయ కమిషనర్, కార్య నిర్వాహణ అధికారి టి సుభద్ర తెలిపారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

◆ రూ.200కోట్లతో రోడ్ల అభివృద్ధికి అంచనాలు సిద్ధం ◆ నూతన అతిథి గృహాల నిర్మాణానికి ప్రతిపాదనలు ◆ రోడ్లు, భవనాల శాఖ మంత్రి జనార్ధన్‌రెడ్డికి ఎంఎల్‌ఎ ఏలూరి వినతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పర్చూరు నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఆర్ అండ్ బి రహదారుల విస్తరణ, బీటీ రోడ్ల మరమత్తులు, తారు రోడ్ల నిర్మాణం, జాతీయ రహదారుల నుంచి గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రహదారులు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డికి ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలను, గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ రహదారుల అభివృద్ధి, నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు మంగళవారం అందజేశారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సరైన నిర్వహణ లేక రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రోడ్లపై అధికారుల నిర్వహణ లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. తక్షణమే రోడ్ల నిర్మాణం, వైండింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి జనార్ధన్‌రెడ్డి రోడ్లను పరిశీలించి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆర్‌అండ్‌బి మంత్రి జనార్ధన్‌రెడ్డికి ప్రతిపాదనలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

రోడ్ల ప్రతిపాదనలు ఇలా

నియోజకవర్గంలో 29రోడ్లు రూ.200కోట్లతో నిర్మాణం, వెడల్పు చేపట్టాలని ప్రతిపాదించారు. 216 జాతీయ రహదారి నుంచి మోటుపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం వైన్డింగ్, 16(5)వ నెంబర్ జాతీయ రహదారి నుంచి నాగండ్ల, కొలలపూడి వరకు బిటి రోడ్డు విస్తరణ, 16వ నెంబర్ జాతీయ రహదారి నుంచి జాగర్లమూడి వరకు బీటీ రోడ్డు విస్తరణ, 16వ నెంబర్ జాతీయ రహదారి నుంచి కొణిదెన వరకు బీటీ రోడ్డు విస్తరణ, 16వ నెంబర్ జాతీయ రహదారి నుంచి గంగవరం వరకు బీటీ రోడ్డు విస్తరణ, 16వ నెంబర్ జాతీయ రహదారి నుంచి నాగరాజుపల్లి వరకు రోడ్డు నిర్మాణం, గుంటూరు - పర్చూరు రోడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణం, బాపట్ల - పర్చూరు రోడ్డు విస్తరణ, ఇంకొల్లు నుంచి పంగులూరు వయా గంగవరం వరకు రోడ్డు ఆధునికరణ, ఇంకొల్లు నుంచి కడవకుదురు రోడ్డు ఆధునికరణ, విస్తరణ, వేటపాలెం నుంచి సంతరావూరు రోడ్డు ప్రత్యేక మరమ్మత్తులు, నాగండ్ల నుంచి అంబటి వారిపాలెం వరకు ఆధునికరణ, పందిళ్ళపల్లి నుంచి కడవకుదురు రోడ్డు వయ మోటుపల్లి రోడ్డు ఆధునికరణ నూతన రోడ్డు నిర్మాణం, పర్చూరు - ఇంకొల్లు రోడ్డు నుంచి సంతరావూరు వయా నాయుడువారిపాలెం మీదుగా జరుబులవారి పాలెం వరకు రోడ్డు ఆధునికరణ, దుద్దుకూరు నుంచి ఈదుముడి వరకు రోడ్డు నిర్మాణం, వీటితోపాటు పలు రోడ్ల ఆధునికరణ, మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

నూతన అతిథి గృహాలకు ప్రతిపాదనలు

నియోజకవర్గంలో మార్టూరు, ఇంకొల్లు, చిన్నగంజాం మండల కేంద్రాల్లో నూతన ఆర్ అండ్ బి అతిథి గృహాలు నిర్మించాలని మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు ప్రతిపాదనలు అందజేశారు. పర్చూరులోని పాత ఆర్ అండ్ బి అతిథి గృహానికి మరమ్మత్తులు చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల పర్యటనల నేపథ్యంలో విశ్రాంతి తీసుకొనుటకు, పాలనా పరమైన అంశాలు, అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకు అనువైన భవనాలు లేనందున అతిథి గృహాల ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దామని, బడి ఈడు గల పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పిదామని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలో యుటిఎఫ్ సభ్యత నమోదు ప్రారంభించారు. బివి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఎం వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వైవి నారాయణ మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలో, సామాజిక స్పృహ కల్పించడంలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రతినిధులు ఈ పోలీసురావు, సిహెచ్ ప్రభాకర్, జె డేవిడ్, ఎం గణపతిరెడ్డి, జి శ్రీనివాసరావు, వి రాఘవేంద్ర, బాబుజిరెడ్డి, పి ఉషకిరణ్, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేషన్ షాపులను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

రేషన్ దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి - చీరాల

రేషన్ బియ్యం అక్రమ నిల్వల సమాచారంతో విజిలెన్స్ అధికారులు సోమవారం రాత్రి దాడులు చేశారు. దండుబాట రోడ్డులోని జాలమ్మ గుడి వద్దనున్న వెంకటేశ్వరరావుకు చెందిన 31వ షాపు, కట్టా హెలిన్‌కు చెందిన 32వ షాపులో అధికారులు తనిఖీలు చేశారు. 31వ షాపులో 91 క్వింటాళ్లకు గాను 65బస్తాలు, 32వ షాపులో 114.50 క్వింటాళ్లకు గాను 30బస్తాలు తగినట్లుగా అధికారులు నిర్ధారించారు. ఆయా షాపుల్లో మిగిలిన రేషన్ బియ్యాన్ని 34, 26 రేషన్ దుకాణాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. షాపు నిర్వాహకులు వెంకటేశ్వరరావు, కట్టా హెలిన్‌పై 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో విజిలెన్స్ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రామచంద్రరావు, డిటి శరత్ పాల్గొన్నారు.

13, 14తేదీల్లో హేతువాద ఉద్యమ మహాసభలు

ప్రజాశక్తి - బాపట్ల

భారత హేతువాద సంఘం 93వ వార్షిక మహాసభలు, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం 23వ ద్వైవార్షిక మహాసభలు ఈనెల 13, 14 తేదీల్లో స్థానిక ఎన్జీఒ హోంలో నిర్వహించనున్నట్లు హేతువాద సంఘం జిల్లా అధ్యక్షులు కరణం రవీంద్రబాబు తెలిపారు. కేరళ, గుజరాత్, కర్ణాటక, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా హేతువాద, మానవ వాద అధ్యయన తరగతులు జరుగుతాయని తెలిపారు. నిత్య జీవితంలో విశ్వతత్వం, జీవతత్వం, విశ్వ పరిణామం, హేతు వాద, మానవ వాద అంశాలపై ఉపన్యాసాలు, సమాధానం ఉంటాయని అన్నారు. ఈ మహాసభల్లో కేరళ నుంచి శ్రీని పట్టతానం, డాక్టర్ పి రాఘవన్, బాబు పల్లికరా, సదానందం, సులేమాన్, తెలంగాణ నుంచి అడియాల శంకర్, కె శ్రీనివాసచారి, డాక్టర్ గుమ్మ వీరన్న హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రవీంద్రబాబు

ఆగస్టు 31 వరకు చేపల వేట నిషేధం

ప్రజాశక్తి - అద్దంకి

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుల ఓబులురెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ పరివాహక ప్రాంత లైసెన్స్ కలిగిన మత్స్యకారులకు ఈనెల 1నుండి ఆగస్టు 31వరకు దేశీయ జలాశయంలలో చేపల వేట నిషేధ కాలంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారని మత్స్య శాఖ సహాయ పరిశీలకులు ఎం రవీంద్ర తెలిపారు. ఈ కాలంలో చేపలు పునరుత్పత్తి గావించును కనుక ఈ కాలంలో చేపలు పట్ట కూడదని తెలిపారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి చేపల వేట చేయడం నేరమన్నారు. ఇది ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించునట్లుగా పరిగణించి చట్టంలోని మత్స్యశాఖ నిబంధనలు అనుసరించి చట్టపరమైన చర్యలతో పాటు జరిమానా విధించ నున్నట్లు తెలిపారు. కనుక రిజర్వాయర్ పరివాహక ప్రాంత మత్స్యకారులు ఆగస్టు 31వరకు వేట నిషేధ కాలంలో చేపల వేట చేయవద్దని తెలిపారు.

పాఠశాలకు కుర్చీలు, రాత పుస్తకాలు బహుకరణ

పాఠశాలకు కుర్చీలు అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి తనయుడు చక్రధర్ పుట్టినరోజు సందర్భంగా రామాయపాలెం పాఠశాలకు కుర్చీలు, విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, టిఎల్ఎం మెటీరియల్ బహుకరించారు. శ్రీరామచంద్ర మూర్తి, శైలజ దంపతును శాలువాతో సత్కరించారు. సభలో హెచ్‌ఎం మల్లాది నాగరాజు, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,సెక్రటరీ చుండూరు మురళి సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, అళహరి హరిప్రసాద్, శ్రీరామచంద్రమూర్తి ధర్మపత్ని శైలజ పాల్గొన్నారు.

డాక్టర్ నాగసూరికి సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి - అద్దంకి

నాగసూరి వేణుగోపాల్

పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ సాహిత్య పురస్కారంను బహు గ్రంథ రచయిత, జనరంజక విజ్ఞాన రచయిత, మాధ్యమాల విశ్లేషకులు, పాఠ్యాంశాల రచయిత, రేడియో ప్రయోక్తయిన డాక్టర్ నాగసూరి వేణుగోపాల్‌కు అందించనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి పేర్కొన్నారు. ఈ నెల 7న ఆదివారం ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో పురస్కార గ్రహీతకు రూ.10వేల నగదు, పట్టువస్త్రాలు అందించటంతో పాటు వారి గ్రంథాలను ప్రముఖ కవుల చేత సభకు పరిచయం చేయించనున్నట్లు తెలిపారు. 80కిపైగా గ్రంథాలు, 3 వేలకుపైగా వ్యాసాలు, 20కిపైగా పుస్తకాలకు సంపాదకత్వం వహించిన డాక్టర్ నాగసూరి వేణుగోపాల్‌కు సాహిత్య పురస్కారం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సాహితీ మిత్ర మండలి ఆధ్వర్యంలో జరుగనున్నట్లు సాహితీ మిత్ర మండలి అధ్యక్షుడు లక్కరాజు చంద్రశేఖర్ తెలిపారు.

ఎండోన్‌మెంట్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎంఎల్‌ఎ

సత్రం స్థలాన్ని అన్యాక్రాంతం కానివ్వం

ప్రజాశక్తి - బాపట్ల

పేదల అవసరాల కోసం శ్రీ పేరం గరుడాచలం నాయుడు దానం చేసి ప్రస్తుతం ఉన్న స్థలాన్ని అంగుళం కూడా అన్యక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఆ భూమి అన్యకాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఐఓసీకి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ఇచ్చిన లీజును తక్షణమే రద్దు చేయాలని కోరారు. సత్రం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న రోటరీ నూతన కార్యవర్గం

రోటరీ క్లబ్ అధ్యక్షునిగా కృష్ణమోహన్

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక రోటరీ భవన్లో జరిగిన 2024-2025 నూతన అధ్యక్షునిగా తోకల కృష్ణమోహన్, కార్యదర్శిగా కోమటి ఆంజనేయులు, కోశాధికారిగా పంబి సదానందరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులకు మాజీ రోటరీ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అడుసుమల్లి గ్రామ పంచాయితీకి హరిప్రసాద్ చేతుల మీదుగా చెత్త రిక్షాను అందజేశారు. కార్యక్రమంలో జాష్టి రంగారావు, అన్నె రత్నప్రభాకర్, ఎం హరిహర ప్రసాద్, ఎల్ రఘురామిరెడ్డి, ఎస్ దినేష్‌రెడ్డి, కె రామకోటయ్య, తేళ్ల రమేష్ చంద్ర, కొల్లా నరేంద్ర కుమార్, కొల్లా శివరామకృష్ణ ప్రసాద్, నాగభైరు శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, రావి సత్యనారాయణ, పాబోలు ఉదయ్ భాస్కర్, కోటా శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, భవనం రాజగోపాలరెడ్డి, కాల్వ సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఈనెల 28నుండి జరగనున్న గ్రూప్-2 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ మంగళవారం నిరసన తెలిపారు. నూతన సిలబస్, కొత్త మోడల్‌లో జరగనున్న పరీక్షలకు అభ్యర్థులు సన్నద్ధం అయ్యేందుకు కొంత గడువు ఇవ్వాలని కోరారు. కొత్త సిలబస్ ప్రకారం పుస్తకాలు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలను కనీసం 3నెలల పాటు వాయిదా వేయాలని కోరారు. కంప్యూటర్ ప్రొఫిషియన్సీ పరీక్షను అలాగే గ్రూపు1 ఇంటర్వ్యూను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు శంకర్, గోపి, అమీన్, రామకృష్ణ, బాబు, వెంకటరెడ్డి, పవన్ పాల్గొన్నారు.

డయేరియా పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పర్చూరు

డయేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ సుకన్య అన్నారు. ఎక్కువ సార్లు వాంతులు, విరేచనాలు అవుతుంటే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్ళాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు మంగళవారం వచ్చిన రోగులకు ఆమె డయేరియా గురించి అవగాహన కల్పించారు. అందరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కాచి చల్లార్చిన నీరు, ఉడికిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని కోరారు.

విజయోత్సవ శుభాకాంక్షలు
పేదల పెన్నిధి... మా శ్రేయోభిలాషి....
శ్రీ కందుల నారాయణరెడ్డి గారు
మరోసారి శాసనసభ్యులుగా
భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా
వారికి శుభాకాంక్షలు... రాబోవు కాలంలో
మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని
మనసారా కోరుకుంటూ....
కందుల చిట్టిబాబు
తర్లుపాడు
మండల టిడిపి ప్రధాన కార్యదర్శి
తాడి చలమారెడ్డి
(ఉమ్మారెడ్డిపల్లి)
టిడిపి మండల నాయకులు
దూదేకుల బుడ్డయ్య,
(ఉమ్మారెడ్డిపల్లి)
టిడిపి మండల నాయకులు
తర్లుపాడు మండలం - ప్రకాశం జిల్లా.

'కందుల'కు విజయోత్సవ శుభాకాంక్షలు
ప్రజల మనిషి... మా శ్రేయోభిలాషి.... గౌ॥ కందుల నారాయణరెడ్డి గారు
మరోసారి శాసనసభ్యులుగా గెలుపొందిన సందర్భంగా
వారికి శుభాకాంక్షలు... అఖండ మెజార్టీని
ఇచ్చిన మార్కాపురం నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు...
కూచిపూడి రోశప్పనాయుడు
టిడిపి మండల నాయకులు, మీర్జపేట
గొలమారి శ్రీనివాసరెడ్డి
టిడిపి మండల నాయకులు,
మీర్జపేట
పసల వెంకటేశ్వర్లు
టిడిపి మండల నాయకులు,
మీర్జపేట
తర్లుపాడు మండలం - ప్రకాశం జిల్లా.

విజయోత్సవ శుభాకాంక్షలు
పేదల పెన్నిధి... మా శ్రేయోభిలాషి.... శ్రీ కందుల నారాయణరెడ్డి గారు మరోసారి శాసనసభ్యులుగా
భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు... రాబోవు కాలంలో
మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనసారా కోరుకుంటూ....
వెలుగు కాశీరావు
టిడిపి మండల జనసేన పార్టీ
నాయకులు, తర్లుపాడు
కొండేబోయిన సునీల్
తర్లుపాడు
రొడ్డా శ్రీనివాసులు,
తాడివారిపల్లి
గుండెబొమ్ము శ్రీను,
సూరెపల్లి
గంజరబోయిన మహేష్,
తర్లుపాడు
గుంటు మోష్షె,
తర్లుపాడు
వెలుగు రమేష్,
కేతగుడిపి
బండారు ఏసురత్నం,
జంగంరెడ్డిపల్లి
చీకటి శివకాశీ నారాయణ,
తర్లుపాడు
తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా.

విజయోత్సవ శుభాకాంక్షలు...
మల్లె లాంటి మంచి మనసుతో... కల్మషం లేని వ్యక్తిత్వంతో..
అందరికీ ఆత్మీయుడుగా.. కార్యకర్తలకు తోడునీడుగా..
అనునిత్యం శ్రమించే ప్రియతమ శాసనసభ్యులు
శ్రీ కందుల నారాయణరెడ్డి గారు
మరోసారి శాసనసభ్యులుగా భారీ మెజార్టీతో
గెలుపొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు...
రాబోవు కాలంలో మరెన్నో ఉన్నత పదవులు
అలంకరించాలని మనసారా కోరుకుంటూ....
వేశపోగు జాన్ (గొల్లపల్లి)
టిడిపి తర్లుపాడు మండల మాజీ అధ్యక్షులు
చింతలపూడి వెంకటేశ్వర్లు
టిడిపి మండల నాయకులు
చింతలపూడి నాగరాజు
టిడిపి మండల నాయకులు
పల్లెబోయిన కేశవులు
టిడిపి మండల నాయకులు
గోసిపాతల దాసు
టిడిపి మండల నాయకులు
గొల్లపల్లి గ్రామం, తర్లుపాడు మండలం - ప్రకాశం జిల్లా.

విజయోత్సవ శుభాకాంక్షలు
ప్రజల మనిషి... మా శ్రేయోభిలాషి.... గౌ॥ కందుల నారాయణరెడ్డి గారు
మరోసారి శాసనసభ్యులుగా గెలుపొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు...
అఖండ మెజార్టీని ఇచ్చిన మార్కాపురం నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు...
మేకల అచ్చిరెడ్డి,
కలుజువ్వలపాడు
టిడిపి మండల నాయకులు
కూనపులి మహేష్‌కుమార్,
కలుజువ్వలపాడు
మేకల నాగార్జునరెడ్డి,
కలుజువ్వలపాడు
తెలగనేని శ్రీనివాసులు,
కలుజువ్వలపాడు
తర్లుపాడు మండలం - ప్రకాశం జిల్లా

'కందుల'కు శుభాకాంక్షలు
నిత్య కృషీవలుడు... బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి...
ప్రియతమ నాయకులు... మార్కాపురం శాసనసభ్యులు
కందుల నారాయణరెడ్డి గారికి విజయోత్సవ శుభాకాంక్షలు...
మార్కాపురం జిల్లా... వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు
అహర్నిశలు కృషి చేస్తారని ఆశిస్తూ...
రాచకుంట్ల మల్లికార్జున
మల్లిఖార్జున కన్‌స్ట్రక్షన్
మార్కాపురం
దూదేకుల నాసరయ్య
టిడిపి పట్టణ బిసిసెల్ ఉపాధ్యక్షులు
32వ వార్డు ఇన్‌ఛార్జ్
మార్కాపురం మునిసిపాలిటి
పిన్నిక శివ
టిడిపి పట్టణ బిసిసెల్ అధ్యక్షులు
మార్కాపురం, ప్రకాశం జిల్లా.
మట్టం వెంకటేశ్వర్లు
కె.కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మార్కాపురం మండలం
రాష్ట్ర టి.డి.పి. బి.సి. సాధికార సమితి నగర (ఉప్పర)
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు